నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం | డిసెంబర్ 09, 2023 | www.navatelangana.com

సిద్ధమవుతున్న ఎమ్మెల్యే క్యాంప్ కారాలయం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. అప్పటి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ భవనాన్ని ఏర్పాటు చేసింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం, మహబూబ్‌నగర్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా యెన్నం శ్రీనివాస్‌రెడ్డి గెలుపొందారు. గత మూడు రోజుల నుంచి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని అన్ని విధాల ముస్తాబు. చేస్తున్నారు. త్వరలో క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్వీకరించే అవకాశం ఉంది.

ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వేముల రేవంత్ రెడ్డికి మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవనంలో ఆయనకు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సిజేబెనర్ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మహిళలకు ఉచిత ప్రయాణం

- పథకాలపై మహిళల ఆనందం
- ఆర్టీసీలో పల్లె వెలుగులోనే ఉచిత ప్రయాణం ఎక్స్ ప్రెస్‌లో ఉచిత ప్రయాణం
- ఆరోగ్య శ్రీ ప్రస్తుత విద్యుత్తు కౌలు రైతుల ఖరారు కని పథకాలు మరి కొన్ని విధి విధానాలు

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలలో సందిగ్గం నెలకొన్నది. బీఆర్ఎస్ మాదిరిగానే పథకాలు అమలు విషయంలో అనేక అనుమానాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అనగానే మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. అయితే పల్లె వెలుగు ఎక్స్‌ప్రెస్‌లకే పరిమితమని ప్రకటన చేయడంతో నిరాశ నిస్పృహ అలుముకున్నాయి. రాజీవ్ ఆరోగ్యశ్రీ, కౌలు రైతులు ,గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్ విషయంలోనూ అనేక అనుమానాలకు తావిస్తోంది. ఉచిత పథకాలు ఏవైనా వాటిని అమలు చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారఅన్న విమర్శలు వస్తున్నాయి.



నవ తెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పాలకులు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఎండమావిగా మారాయి. పథకాల అమలులో పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు.గత పాలకులు రుణమాఫీ ఉద్యోగ అవకాశాలు వంటివి అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించినందు వల్లే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. గత పాలకులు ఇచ్చిన హామీలను అమలు చేయలేదు అన్న విమర్శలను ఈ ప్రభుత్వం అధిగమిస్తుందో లేదో చూడాలి. 2023లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు వాటి అమలుపై ప్రజల్లో సందిగ్ధం నెలకొన్నది. ముఖ్యంగా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం అనేది పాక్షికమే అనే విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అని చెబుతున్న అది పాక్షికమే అని ప్రభుత్వ ప్రకటనలు తెలియజేస్తున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 9 డిపోల పరిధిలో 850 ఆర్టీసీ బస్సులున్నాయి. అందులో కేవలం 250 మాత్రమే పల్లె వెలుగు బస్సులున్నాయి. కొత్తగా అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం అని ఎక్స్‌ప్రెస్ లు పల్లె వెలుగులకు అవకాశం కల్పించారు. అది కూడా అంతర్రాష్ట్ర ప్రయాణానికి వర్తింపజేశారు. ముఖ్యంగా పరిమితంగా ఉన్న పల్లె వెలుగులను విస్తృతం చేయకుండా ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అని చెప్పడం విడ్డూరమే. ఇందులో ఉద్యోగస్తులు, ఉద్యోగస్తుల భార్యలు తదితర ప్రయాణికులపై సరైన నిర్ణయం ఇప్పటికీ రాలేదు. నిర్ణయాలు త్వరిత గతిన జారీ చేస్తే మహిళలకు ప్రయాణం సుగమం అవుతుందని మహిళా సంఘాలు కోరుతున్నారు. ఇక రాజీవ్ ఆరోగ్యశ్రీ విషయంలోనూ ప్రభుత్వము నుంచి ఎటువంటి నిర్ధారణ రాలేదు. ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న వాళ్లకు పోలీస్ శాఖలో పనిచేస్తున్న వారికి మీడియాకు వర్తిస్తుందా లేదన్న అంశం చెప్పలేదు. ఉచిత పథకాల విషయంలో వస్తున్న సందేహాలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిబంధనలు జారీ చేయాలని పార్టీలు ప్రజా సంఘాలు కోరుతున్నారు.ప్రధానంగా 20 యూనిట్లు విద్యుత్తు వాడిన గృహ వినియోగదారులకు ఉచితము అన్నారు. ఇందులో అనేక సందేహాలు ఉన్నాయి.

దళిత సామాజిక వర్గానికి ఇంకేమైనా అధికంగా సరఫరా చేస్తారా ఉద్యోగస్తులకు ఈ అవకాశం వర్తిస్తుందా లేదా అనే విషయంలో ప్రభుత్వం నుండి ఆదేశాలు రావాల్సి ఉంది.ప్రధానంగా కౌలు రైతుల విషయంలో ఒక నిర్ణయం రాలేదు. కౌలు రైతులకు భూస్వాములు రాతపూర్వకంగా ఎటువంటి హామీ ఇవ్వరు. వీరికి తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఎటువంటి భరోసా ఇస్తుందో చెప్పాలి. ముఖ్యంగా ఎటువంటి హామీ పత్రాలు లేని కవులు, రైతులకు సంక్షేమ పథకాలు ఎలా అమలు చేస్తారో తెలియడం లేదు. రైతు భరోసా రైతుబంధు రుణమాఫీ విషయంలోనూ ప్రభుత్వ నుంచి ఎటువంటి నిర్ణయం జరగలేదు. దీంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హామీలపై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నీలి నీడలు కమ్ముకున్నాయి.

పల్లె వెలుగు ఎక్స్ ప్రెస్ లో మాత్రమే ఉచితం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు నేటి నుండి ఉచిత ప్రయాణంఅనే విషయం వాస్తవమే. అయితే పల్లె వెలుగు ఎక్స్‌ప్రెస్ లో మాత్రమే ఉచితంగా అవకాశం ఉంటుంది. ఎందుకు ఆధార్ కార్డు ఓటర్ ఐడి కార్డు వెంట తెచ్చుకోవాలి. ఎక్స్‌ప్రెస్ సూపర్ డీలక్స్‌లో అవకాశం లేదు. ప్రధానంగా రాష్ట్రం వదిలి ఇతర రాష్ట్రాలకు వెళ్లిన వారికి చార్జి తీసుకోబడును.

వివాహ వేడుకల్లో మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య హాజరు



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలం చొక్కంపేట గ్రామానికి చెందిన మరాఠీ గోపాల్ బావమరిది వివాహ వేడుకల్లో షాద్ నగర్ లోని కేఎస్ఆర్ గార్డెన్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్న యువనేత ఎమ్మెల్యే అనిరుద్ అన్న యువ సైనికులు ఈ వివాహ వేడుకల్లో నూతన వధూవరులైన పండరి, పావని దంపతులను ఎంపీటీసీ ఆవులమంద లక్ష్మయ్య అనిరుద్ యువసేన సభ్యులు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అనిరుద్ యువసేన సభ్యులు తదితరులు ఉన్నారు.

కసిరెడ్డికి ఘన సన్మానం



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సంచలన విజయం సాధించిన కసిరెడ్డి నారాయణరెడ్డిని నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు శుక్రవారం హైదరాబాదులోని ఆయన చాంబర్లో ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శన్వాజ్ ఖాన్, సర్పంచ్ లింగారెడ్డి తదితరులు నారాయణరెడ్డి కి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణరెడ్డి విజయంతో కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. వారి వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

మంత్రి జూపల్లికి ఘన సన్మానం



నవ తెలంగాణ- వెల్దండ

తెలంగాణ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొల్లాపూర్ శాసనసభ్యులు జూపల్లి కృష్ణారావు,కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి లను వెల్దండ మండల కేంద్ర సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి , నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు రామకృష్ణ తదితర నాయకులు హైదరాబాద్ లోని వారి నివాసాలలో కలిశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచిన వారికి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం కల్వకుర్తి నియోజకవర్గానికి, వెల్దండ మండలానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు. వారి వెంట మాజీ కరిముక సంఘం నాయకులు ఆనంద్ కుమార్, కల్వకుర్తి మున్సిపల్ కౌన్సిలర్ శానవాజ్ ఖాన్ , జంగారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ లింగారెడ్డి ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : నూతన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు ప్రమాణ స్వీకారం ఉత్సవానికి వెళ్లి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పుష్పగుచ్చాను ఇచ్చి షాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెన్నచర్ల సర్పంచ్ డి. రాధ బాలస్వామి , ఎంపీటీసీ రవి కుమార్ , సీనియర్ నాయకులు జె. శ్రీధర్ రెడ్డి , బాలింగ చారి కూడా సన్మానించారు.అదేవిదంగా యువనాయకులు ఎండీ. నిరంజన్ ,జంగం పెద్ద రాజు,రాంప్రసాద్, సలీమ్,సుదర్శన్, రామకృష్ణ, సురేష్గౌడ్, రాములు, అంజి,సళేశ్వరం,స్వామి,చరణ్,విరస్వామి, కార్తీక్,మల్లేష్, తిరుపత య్యషఫీ, ప్రసాద్,నిరంజన్ రైతులు పాల్గొన్నారు.



రేవంత్ రెడ్డి సీఎం కావడంపై స్వీట్లు పంపిణీ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి జిల్లాకు చెందిన రేవంత్ రెడ్డి సీఎం అయిన సందర్భంగా అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం స్టేషన్ ఏరియాలోని మజీద్ ఆవరణలో శుక్రవారం ముస్లింలకు స్వీట్లు పంపిణీ చేసి తినిపించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు జహంగీర్ బాబా మాట్లాడుతూ జిల్లాకు చెందిన రేవంత్ రెడ్డి సీఎం కావడం సంతోషంగా ఉందన్నారు. సీఎంగా ప్రమాణా స్వీకార సమయంలో మేము సేవకులమని రేవంత్ రెడ్డి చెప్పడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పలు అంశాలను పెట్టాలని కోరుతూ తమ సొసైటీ తరఫున కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి వినతిపత్రం పంపించారు. పేదలకు ఇళ్లు, విద్యార్థులకు ఉచిత విద్య, ప్రభుత్వ ఉద్యోగులకు పాత పింఛన్ విధానం, ఆర్టీసీ ఉద్యోగులకు రెండు పీఆర్సీలు, ప్రభుత్వంలో విలీనం ప్రక్రియను త్వరగా చేపట్టాలని కోరారు.ముస్లింలకు ప్రభుత్వ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని కొరారు.అన్ని భాషలను అధికారికంగా గుర్తించాలని కోరారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. అదేవిధంగా మౌలానా గులాం మొహమ్మద్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ యాఖూబ్, మౌలానా గులాం 'మహ్మద్, రహెమాన్ సోఫి, ఎస్ఎం.పాషు, షేక్ మహమూద్, ఆరిఫ్, అహ్మద్, మహ్మద్ సలీం, వాజిద్, జవ్వాద్ అలీ, హఫిజ్, మజహర్ పాల్గొన్నారు.

యువ నేత అభిమన్యు రెడ్డిని కలిసిన బదిలీ తాండవాసులు



నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని కొర్ర తాండ గ్రామపంచాయతీలో గల బదిలీ తాండ వాసులు బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డిని ఆయన నివాస గృహనికి మర్యాదపూర్వకంగా కలిసి బొకేతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ ఓడిన మీ వెంట నేనుంటాను మీ కోసమే వస్తానని బరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బదిలీ తండా గ్రామ పెద్దలు జెమ్లా నాయక్, సంగ్యా నాయక్, శంకర్ నాయక్, లింగ్యా నాయక్, రాములు నాయక్, కె శంకర్ నాయక్,వాల్య నాయక్, వార్డ్ మెంబర్ చందర్, యువకులు రెడ్యా, నరసింహ, సురేష్, భాస్కర్,సాంబ, గణేష్, హరి, పాల్గొన్నారు.

అధైర్య పడకండి అండగా ఉంటా..

పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి



నవతెలంగాణ-గండీడ్

రాజకీయాల్లో గెలుపోటములు సహజమని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు అధైర్య పడుద్దని,అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తా మన్నారు. మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా మన్నారు. ప్రతిపక్ష హెూదాలో ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన6గ్యారంటీలు అమలు చేయడంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన ప్రజల తరపున పోరాటం చేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.రానున్న స్థానిక ఎలక్షన్లలో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి రాజ్ రెడ్డి,జడ్పీటీసీ సభ్యుడు మాచారం శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,ఉమ్మడి గండీడ్ మండల అధ్యక్షులు పెంట్యా నాయక్,బిక్షపతి, గ్రామ బీఆర్ఎస్ సర్పంచులు,ఎంపీటీసీలు గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వికలాంగులకు చేయూత



నవతెలంగాణ- మహబూబ్ నగర్

వనపర్తి జిల్లాలోని వికలాంగులందరూ స్వయం ఉపాధి తో ఆర్థికంగా ఎదగడానికి డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ , సిడ్బి అధ్వర్యంలో ఆర్థిక ఎందుకు చేయూత అందించారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా లోని చిన్న చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలైనటువంటి దివ్యాంగులను గుర్తించి ,వారికి వారి ప్రతిభకు తగ్గట్టుగా వారు చేస్తున్న వ్యాపారాలను మరియు మెరుగైన జీవనోపాధిని పొందడానికి వికారాబాద్ లో రెండు రోజులు ట్రైనింగ్ ఇచ్చారు. అర్హులైన వికలాంగులకు 25 వేల ఆర్థిక సహాయాన్ని 32మందికి ఇచ్చారు. ప్రతి నిరుపేద దివ్యాంగుల్ని గుర్తించి వారికి ఆర్థిక సాయం అందించేలా చేస్తామని సిటీ నుంచి రామకృష్ణ డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ నుండి శ్రీ లక్ష్మీ , పిఎన్ శ్రీనివాస్, ఉదయ్ కె, పీ అరుణ్ ప్రసాద్ రెడ్డి లు తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డికి గిరిజన సంఘం నాయకులు అభినందనలు

- ప్రతి తండాల గ్రామపంచాయతీకి కోటి రూపాయలు చొప్పున నిధులు, ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలి
- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ నుండి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అశోక్, ఎం. శంకర్ నాయక్

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా నియమితులైన ఎనుముల రేవంత్ రెడ్డి, గిరిజన బిడ్డ సీతక్క తో పాటు మంత్రివర్గానికి తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ నుండి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అశోక్, ఎం. శంకర్ నాయక్ లు ఒక ప్రకటనలో అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో గిరిజనులకు అనేక రకాల వాగ్దానాలు చేసినందున వాటి అమలుకు కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో పెంచిన రిజర్వేషన్ జీవో 33కు తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలన్నారు. పోడు భూములను సాగు చేస్తున్న గిరిజనులందరికి హక్కు పత్రాల పంపిణీ, మైదాన ప్రాంత గిరిజనుల అభివృద్ధికి అన్ని జిల్లాల్లో ఐటీడీఏల ఏర్పాటు చేయలన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రతి తండాల గ్రామపంచాయతీకి కోటి రూపాయలు చొప్పున నిధులు, తండాల అభివృద్ధి బోర్డు, ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఆదివాసీ గిరిజన తెగలవారీగా మూడు కార్పొరేషన్ల ఏర్పాటు, ప్రతి గిరిజన కుటుంబానికి 15 లక్షల రుణాలు, వివిధ ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లలో ఖాళీగా ఉన్న ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, ఇండ్లు ఇండ్ల స్థలాలు, గిరిజన విద్య ఆరోగ్యం వంటి అంశాల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు తక్షణం కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

10న వెంకటేశ్వర శతకం ఆవిష్కరణ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షురాలు, ప్రముఖ రచయిత్రి రావూరి వనజ రచించిన 'వేంకటేశ్వర శతకం' గ్రంథావిష్కరణ కార్యక్రమాన్ని ఈనెల 10న జిల్లా కేంద్రంలోని భారత్ స్కౌట్స్, గైడ్స్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి జి శాంతా రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి,అఖిల భారతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా డాక్టర్ పొద్దుటూరి ఎల్లారెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తుండగా పుస్తకాన్ని అవధాని అవుసుల భానుప్రకాశాచార్య సమీక్షిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని కవులు, రచయితలు సాహిత్యాభిమానులందరూ అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

నవతెలంగాణ 2
వనపర్తి
శనివారం | డిసెంబర్ 09, 2023 | www.navatelangana.com

దివంగత అడిషనల్ ఎస్పీ కుటుంబాన్ని.. పరామర్శించిన మంత్రి



నవతెలంగాణ - వీపనగండ్ల

కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన అడిషనల్ ఎస్పీ ప్యారాసాని మురళి వారం రోజుల క్రితం అనారోగ్యంతో హైదరాబాదులో మృతి చెందడం జరిగింది. రాష్ట్ర పౌరసర పరాల శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హైదరాబాదులోని చిత్రపురి కాలనీలో మురళి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.

పెన్షన్ పెంచాలని .. ఆర్టీసీ కార్మికుల రిలే నిరాహార దీక్ష



నవతెలంగాణ - వనపర్తి రూరల్

ఆర్టీసీ తదితర ప్రభుత్వ రంగ సంస్థల విశ్రాంత ఉద్యోగులకు పీఎఫ్ నుంచి వస్తున్నటువంటి కనీస పెన్షన్ డీఏ తో కలిపి పెంచాలని , తదితర డిమాండ్ల కొరకై పెన్షనర్ల జాతీయ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షుడు అశోక్ రావత్ శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని, ఆయన చేపట్టినటువంటి దీక్షకు మద్దతుగా శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో బస్ డిపో దగ్గర ఆర్టీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందని రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు సత్తెన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ పెంపునకు అనేక సంవత్సరాలుగా ఆందోళనలు నిర్వహిస్తున్న పెంచడం లేదని, కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చి కూడా పరిష్కరించకపోవడం సిగ్గుచేటని అన్నారు. పెన్షన్ను డీఏతో రూ.7500లకు పెంచాలని అన్నారు. పెన్షన్ల భార్యాభర్తలకు ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు గోపాల్ రెడ్డి బాలయ్య సత్యం స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ..



వనపర్తి రూరల్ : కేసీఆర్‌కు గాయం అయినందువల్ల ఆయన ఆరోగ్యం బాగుండాలని , త్వరగా కోలుకోవాలని బీఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మార్కెట్ కమిటీ డైరెక్టర్ హైదరాబాద్ బీ.ఆర్.ఎస్ అధ్యక్షులు గొల్ల రామచంద్ర ప్రార్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు త్వరగా కోలుకోవాలని, ఈ దేశానికి రైతే రాజని నిరూపించేందుకు ఆయన ప్రణాళిక ద్వారా డెవలప్మెంట్ చేశారని అన్నారు. రైతులకు పెట్టబడి నిమిత్తం రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టారని, మన జిల్లా బీటలు వారిన భూములలో నేడు పచ్చని పంటలతో కలగళగలాడుతున్నాయని అన్నారు. ప్రతి చెరువు నిండుకుండలా ఉంటుందని, చెరువు పరిసర ప్రాంతాలు కూడా ఎంతో సుందరవదనంగా తీర్చిదిద్దారన్నారు. అదేవిధంగా రైతులకు రైతు బీమా ప్రవేశపెట్టారని వివరించారు. బీదలకు ఆసుపత్రులలో చికిత్సకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఎంతోమందికి ఆర్థిక సహాయం అందించారని అన్నారు.

కాంగ్రెస్ వారిపై కేసులు పెట్టాలి..

- వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ,

మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్

నవతెలంగాణ- వనపర్తి రూరల్



వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడటాన్ని నిరసిస్తూ.. వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ శుక్రవారం మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలు తెలుసుకొని సభ్యత సంస్కారంతో నాయకులు మాట్లాడాలని నిరాధార ఆరోపణలు చేస్తే ఖబర్దార్ తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని దేవాలయంగా భావించి అక్కడికి వచ్చిన ప్రజలకు ఇబ్బంది కలగకుండా తన తల్లి గారి జ్ఞాపకార్థమై షెడ్యూల్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఓడిన తర్వాత తన తల్లికి అవమానం జరుగుతుందని భావించి దానిని తొలగించడం జరిగిందని ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేవలం కన్స్ట్రక్షన్ బిల్డింగ్ మాత్రమే కట్టిస్తారని, అందులో ఫర్నిచర్ ఎవరికి అనుకూలంగా వారు పెట్టుకుంటారని ఈ విషయం కూడా తెలియకుండా కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం ఏందని ఇది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. నిబంధనలు పాటించిన మాజీ మంత్రి మీద కేసు పెట్టమంటారా నిరాధార ఆరోపణలు చేసిన మీ మీద కేసులు పెట్టాలని అన్నారు. చేతనైతే ప్రభుత్వం మీదే కదా విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని, ప్రచారం కోసం ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించే ప్రసక్తే లేదని, రాజకీయాలలో స్థానికేతరులు చేరి వనపర్తి రాజకీయాన్ని కలుషితం చేస్తున్నారని ప్రజలు వీటిని నమ్మరని రన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు కంచె రవి , పుట్టపాకల మహేష్ , నాయకులు గంధం పరంజ్యోతి , సూర్యవంశం, గిరి యుగంధర్ రెడ్డి , అనపర్తి రాము , మంద రాము , వజ్రాల సాయిబాబా , గంధం ప్రశాంత్ , తోట సాయి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి జూపల్లికి శుభాకాంక్షలు : మండల కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- వీపనగండ్ల



కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా హైదరాబాదులో వీపనగండ్ల మండల మాజీ రైతుబంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, పానగల్ సింగల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, వీపనగండ్ల మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు వావిలాల మదన్ మోహన్ రావు, రఘునాథ్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి లు మంత్రి జూపల్లి కి పుష్ప గుచ్చం ఇచ్చి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రావడం రాష్ట్ర అభివృద్ధితోపాటు తాలూకా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి భద్రత ఏదీ..? : రాచాల

నవతెలంగాణ -వనపర్తి రూరల్

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి భద్రత ఏదీ అని ప్రజలు ఓట్లు వేయకపోతే ఇలాంటి కక్ష సాధింపు చర్యలు చేపడతారా.. క్యాంపు కార్యాలయంలో ఫర్నిచర్ రేకుల షెడ్యూల్ తీసుకెళ్లారని సామాన్య ప్రజల కోసం వేసిన రేకుల షెడ్‌ను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తీసుకెళ్లారని నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ ఓటు వేయకపోతే కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని రాచాల ప్రశ్నించారు. క్యాంపు కార్యాలయంలో ఫర్నిచర్ రేకుల షెడ్డులు ఏసీలు తీసుకుపోతుంటే అధికారులు ఏమి చేస్తున్నారని కార్యానికి భద్రత లెదని ఏ అధికారికి సమాచారం ఇచ్చి కార్యాలయంలోని వస్తువులు తీసుకెళ్లాడు సంబంధిత అధికారులు తెలిపాలని డిమాండ్ చేశారు. ఇన్నాళ్లు ప్రజలే దేవుళ్ళు.. ప్రజల కోసం ఏదైనా చేస్తానని వేదాలు వల్లించిన మాజీ మంత్రి ఇలాంటి చిల్లర పనులు చేయడం ఆయనకే సాధ్యమని ఎద్దేవా చేశారు. ప్రజల సొమ్మును తీసుకు పోతుంటే ఆపాల్సిన పోలీ సులే బీ.ఆర్.ఎస్ కార్యకర్తల వ్యవహరించారని ఇప్పటికైనా పోలీ సులు కళ్లు తెరిచి ప్రజలకు ప్రజాధనానికి భద్రత కల్పించాలని అన్నారు .ప్రజా ధనాన్ని లూటీ చేసిన మాజీ మంత్రి పై వెంటనే చోరీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిన మాజీ మంత్రిపై విచారణ చేసి జైలుకు పంపించాలని డిమాండ్ చేశారు ఎలాంటి ప్రో స్టింగ్స్ లేకుండా చెరువుల మరమ్మ త్తులు తదితర పనులు చేసి ఎక్కువ బిల్లులు చేసు కుని ప్రజాధనాన్ని దోచుకు న్నారని, ఈ విష యం నియోజకవర్గం అవినీతిపై విచారణ చేయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర చందర్ కౌన్సిలర్లు సత్యం సాగర్ బ్రహ్మచారి వెంకటేష్ సతీష్ శివ యాదవ్ శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు



మానవ హక్కులపై అవగాహన



వనపర్తి రూరల్ : మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం విద్యా ర్థులకు మానవహక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ బీ. రవికుమార్ , జూనియర్ సివిల్ జడ్జి పాల్గొని మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో మానవునికి హక్కులు , బాధ్యతలు, జాతి కుల మత భేదాలు లేకుండా అమలు కావాలని , కానీ అనుకున్న మేర మనం వాటిని అమలు చేయలేకపోతున్నామని విద్యార్థులు తమ బంగారు భవిష్యత్‌ను చేతులారా చెడగొట్టుకున్నారని వారన్నారు ప్రభుత్వం కల్పిస్తున్న టువంటి మౌలిక వసతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. డిఫెన్స్ న్యాయవాది ఉత్తరయ్య మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ క్రైమ్ డ్రైవింగ్ తదితర చట్టాలపై అవగాహన పెంచుకొని ముసలుకోవాలని ఉచిత న్యాయం పొందాలనుకునేవారు లోకాదాలత్ ను సంప్రదించాలని ఆయన తెలియజేశారు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డేగల కృష్ణయ్య మాట్లాడుతూ మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టకపోతే మన మనుగడకే తావుండదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రవీంద్రబాబు విద్య శ్రీదేవి కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ జీ జె రమేష్ కుమార్ స్టాఫ్ మెంబర్స్ లోకాదాల సిబ్బంది నాగరత్నమ్మ శేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.



ఆరోగ్య కార్యక్రమాలపై టార్గెట్ ఖచ్చితంగా చేయాలి



నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశం మందిరం శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సూపర్వైజర్లకు ప్రగతి నివేదిక సమీక్ష నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ చేస్తున్నటువంటి అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ పైన ప్రగతి పరిశీలన చేసి 100% టార్గెట్ కచ్చితంగా చేయాలని ప్రతి ఆశా వర్కర్లు గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి గర్భిణీలను గుర్తించి ఆశ రిజిస్టర్ నందు ఆన్లైన్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేయాలని గర్భిణులకు వ్యాక్సిన్ ఖచ్చితంగా ఇప్పించాలని, క్షయ వ్యాధి చిన్నపిల్లల సంరక్షణ , వ్యాధినిరోధక టీకాలు , రాష్ట్రీయ బాల స్వస్తియ సంరక్షణ కార్యక్రమం, ప్రతి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఐరన్ పోలిక్ మాత్రలు ఇచ్చి అవగాహన కల్పించాలన్నారు. తెలంగాణ డయాగ్నోటిక్ పరీక్ష కేంద్రం కు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి పేషెంట్ రక్తపరీక్షల శాంపిళ్లను పెంచాలని, సమా జంలో మానసిక ప్రశాంతత ఆరోగ్యంపై అవ గాహన కలిగించాలని, అవసరమైన వారిని జిల్లాలో మానసిక వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. అసంక్ర మిత వ్యాధుల నిర్ధారణ మూడవ రౌండ్ పరీక్షలు జనవరి నుంచి ప్రారంభమవుతా యని, మధు మేహ రక్త పోటు వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి ఉచితంగా మందుల పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రామచంద్ర రావు, డాక్టర్ సాయినాథ్ రెడ్డి , డాక్టర్ పరిమళ , డాక్టర్ మంజుల , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, అధికారులు , సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం గర్వంగా ఉంది

నవతెలంగాణ - పెబ్బేరు



రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం గర్వంగా ఉందని పెబ్బేరు సీనియర్ జర్నలిస్టు బీ రమేష్ పేర్కొన్నారు. సంవత్సరంలో వనపర్తి కేడీఆర్ నగర్లో తను రేవంత్ రెడ్డి, ఆర్టిస్టు సూరి కలిసి ఒకే రూమ్ లో చిత్రలేఖనం కోసం కలిసి ఉన్నాం. రేవంత్ రెడ్డి అప్పట్లోనే మంచి వాగ్దాటినీ ప్రదర్శించేవారు. తర్వాత రూమ్ మార్చిన కలిసి ఆప్యాయంగా పలకరించేవారు. ఈ నెల 4వ తేదీన తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తున్నారని తెలిసి మెసేజ్ చేస్తే దాన్ని రిసీవ్ చేసుకున్నారని అన్నారు. కాలేజీ రోజుల్లో ఒకే రూముల్లో కలిసి ఉన్న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం గర్వంగా ఉంది అన్నారు.

కేసీఆర్ ఆరోగ్యం నిలకడగా ఉంది.. ఎవరూ ఆందోళన చెందొద్దు

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలయానికి పలువురు కార్యకర్తలు వచ్చి కేసీఆర్ ఆరోగ్యం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు దానికి గాను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కేసీఆర్ ఆరోగ్యం నిలకడగా ఉందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నాయకులకు తెలిపారు . అనంతరం పలు సమస్యలపై మాజీ మంత్రి దృష్టికి తీసుకురాగా సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధ అధికారులకు ఆదేశించారు ప్రజా సమస్యలపై అధికారులకు నాయకులకు సూచనలు చేశారు కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు మీ సమస్యల పరిష్కారం కోసం జిల్లా పార్టీ కార్యాలయంలో నాతోపాటు నాయకులు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి ఎంపీపీ కృష్ణ నాయక్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ నందిమల్ల అశోక్ శ్యామ్ కౌన్సిలర్లు బండారి కృష్ణ పాతనాటి కృష్ణ కంచరవి నాగన్న యాదవ్ రెడ్డి చెన్నా రాములు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం పరంజ్యోతి ఎల్ఐసి కృష్ణ స్టార్ రహీం పాతకోట శేఖర్ జేఏసీ వేణుగోపాల్ గులాం ఖాదర్ ఖాన్ పాషా అస్లాం నందిమల్ల రమేష్ ఎండి గౌస్ గంధం విజయ్ ది డానియల్ చిట్యాల రాము బాలరాజు కార్తీక్ తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ కుటుంబానికి రావుల ఆర్థిక సహాయం

వనపర్తి రూరల్ : 15 రోజుల క్రితం పసుపుల జనార్దన్ అనే నాయీ బ్రాహ్మణుడు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయాన్ని మాజీ మంత్రి రావుల చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.. వెంటనే స్పందించి రావుల చంద్రశేఖర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారిని ఓదార్చి ఖర్చుల నిమిత్తం ఐదు వేల ఆర్థిక సహాయాన్ని బీఆర్ ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ ద్వారా అందించాలని రావుల తెలిపారు. ఆయన పిలుపుమేరకు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆయన భార్య తిరుపతమ్మకు ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ శ్రీను , నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మోహన్ సంపత్ వెంకటస్వామి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
నాగర్‌కర్నూల్
3
శనివారం డిసెంబర్ 09, 2023 www.navatelangana.com



మానవ హక్కులపై అవగాహన

నవతెలంగాణ -బల్మూరు

ఫౌండేషన్ ఫర్ సెన్స్ టేబుల్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని జూనియర్ కళాశాల కొండనాగులలో అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సంస్థ సిబ్బంది రేషఉ్యస్ కోఆర్డినేటర్ మహేష్ ,జయప్రకాష్ ప్రిన్సిపల్ సాబీర్ ,ఖతూన్ ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల,ఉమెన్ హ్యాబు సునీత, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు,మరియు ట్రైబల్ కమ్యూనిటీ వెట్టిచాకి నుండి పొందినటువంటి బల్మూరు గ్రామంలో కార్మికులు పాల్గొన్నారు. ముఖ్యంగా మన భారతదేశంలో 1993 నుంచి నేషనల్ హ్యూమన్ రైస్ కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. న్యూఢిల్లీలో ఏర్పాటు చేయడం జరిగింది అయితే ప్రతి ఒక్కరికి హక్కులనేది కల్పించడం జరిగింది రాజ్యాంగబద్ధంగా,రాజ్యాంగం ద్వారా మానవునికి కల్పించిన హక్కుల మీద అవగాహన కల్పించి ఈ హక్కులు భంగం కలిగినట్లయితే, రాజ్యాంగం ద్వారా వీటిని రక్షించుకోవచ్చని తెలిపారు. చరిత్ర ప్రకారంగా చూసుకుంటే 1948 కంటే ముందు హక్కులనేటివి ఉండేవి కాదు కేవలం 3శాతం మనుషులకు మాత్రమే హక్కులు ఉండేవి కానీ 1948 డిసెంబర్ 10 నుంచి ప్రపంచ వ్యాప్తంగా హక్కులనేది మానవ సమాజానికి కల్పించారు. రాజ్యాంగం ద్వారా కల్పించే హక్కులు అవి శ్రామికులకుగాని విద్యార్థులకు గాని పత్రికల గాని ఇలా హక్కులనేవి కనిపించడం జరిగిందని, ఈ సందర్భంగా విద్యార్థులకు ఫౌండేషన్ ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.

నూతన ప్రభుత్వ ఏర్పాటు పట్ల హర్షం



నవ తెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ రోజు టీఎన్జీఓ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బావండ్ల వెంకటేష్, ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఉద్యోగులు సంబురాలు నిర్వహించారు. ఈసందర్భంగా నాగర్ కర్నూల్ ఐడిఓసిలో టీఎన్జీవో ఉద్యోగులు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు..ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు తాము శక్తి వంచన లేకుండా రెట్టింపు ఉత్సాహంతో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తామని స్పష్టం చేశారు.ఉద్యోగుల సమస్యలయిన సీపీఎస్ రద్దు,పిఆర్సీ,డిఏ బకాయిలను ప్రభుత్వం చెల్లించాలని ప్రతినెలా ఒకటవ తారీఖున జీతాలు వచ్చేలా కొత్త ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.పది లక్షల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల కుటుంబాల ఆకాంక్షల మేరకు ప్రభుత్వం తో కలిసి పనిచేస్తామని ,రాష్ట్ర అభివృద్ధి కోసం, సంక్షేమ పథకాల అమలు కోసం ఉద్యోగులుగా ప్రభుత్వంతో కలిసి సమన్వయం చేసుకుని ముందుకెళతా మన్నారు. ఉద్యోగుల ఆకాంక్షల మేరకు నూతన ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పలు అనుకూల నిర్ణయాలను ప్రకటించిందని, ఆయా మ్యానిఫెస్టో అమలుకోసం, ప్రభుత్వానికి అండగా ఉంటామన్నారు. నూతన ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయుటంలో ప్రభుత్వ ఉద్యోగులుగా ముందుంటామని ఏ సందర్భంగా తెలిపినారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి ఆర్ లక్ష్మణ్, కోశాధికారి ఎండి షర్ఫుద్దీన్, సహాధ్యక్షులు సత్యనారాయణ యాదవ్, ప్రచార కార్యదర్శి ఎం సురేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు జంగయ్య ,ఆలేటి కృష్ణయ్య కృష్ణయ్య,మహిళా నాయకులు ,సరిత,జ్యోతి,,అరుణాదేవి,కొల్లాపూర్ యూనిట్ అధ్యక్షులు జీకే వెంకటేష్, కార్యదర్శి సురేందర్ వివిధ శాఖల ఉద్యోగులు, టిజివోలు, 4వ తరగతి ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవ ఎన్నిక

- జిల్లా అధ్యక్షులుగా చవిటి రమేష్



నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా చవిటి రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శిగా కంటేకార్ రాఘవేందర్‌తో పాటు జిల్లా ఉపాధ్యక్షులుగా . రాఘవేందర్‌ని జిల్లా సహాయ కార్యదర్శిగా జి. చందుని, ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు కావలి అశోక్ కుమార్, ఎన్నికల అధికారిగా రాజు అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ మాట్లాడుతూ ,నూతన ప్రభుత్వానికి ఉపాధ్యాయ లోకం తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. పాఠశాల విద్యకు బడ్జెట్లో 15శాతం కేటాయించాలని, పేద,మధ్య తరగతి విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలన్నారు.ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని, 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని కోరారు.కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ బాధ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం తర్వాత మహిళల ఉచిత ప్రయాణం

నవతెలంగాణ కందనూలు

ఆర్టీసీ మహిళా ప్రయాణికు లకు ముఖ్య గమనిక రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించి తలపెట్టిన మహిళల ఉచిత ప్రయాణం గురించి తెలియజేయునది శనివారం మధ్యాహ్నం రెండు గంటల కు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని మధ్యాహ్నం రెండు గంటల తర్వాత ప్రారంభించబడునని తెలిపారు. కావున మహిళా ప్రయాణికులు ఇట్టి అవకాశాన్ని పల్లె వెలుగు మరియు ఎక్స్‌ప్రెస్ సర్వీస్ లో మాత్రమే మీ యొక్క ఓటర్ ఐడి కార్డు గాని ఆధార్ కార్డు గానీ మీరు ప్రయాణం చేసేటప్పుడు దగ్గర ఉంచుకొనగలరు కావున మహిళా ప్రయాణికులు సహకరించగలరని మనవి చేయుచున్నామని నాగర్‌కర్నూల్ డిపో మేనేజర్ టీ దేవరాజు అన్నారు.



రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక

బిజినేపల్లి : మండలంలోని పాలెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎం పికైనట్లు ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న స్నేహిత, 9వ తరగతి అజయ్ యాదవ్ల ఎంపికైనట్లు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ లావణ్య నాగాజు, ఉపసర్పంచ్ చికొండ్ర రాములు, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి, సత్యనారాయణలను అభినందించారు.






మంత్రి పదవిపై కసిరెడ్డి ఆశలు..

- రెండుసార్లు ఎమ్మెల్సీ, ఒకసారి ఎమ్మెల్యేగా గెలుపు
- విద్యాసంస్థల అధినేత కసిరెడ్డి
- మంత్రి పదవి ఇవ్వాలి : నియోజకవర్గ ప్రజలు

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

మొన్నటి వరకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీగా పనిచేసిన కసిరెడ్డి నారాయణరెడ్డి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి సంచలన విజయం సాధించారు. ఉమ్మడి జిల్లా నుంచి రెండుసార్లు ఎమ్మెల్సీగా గెలుపొందిన ఆయన మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో మంత్రి పదవి పై ఆశలు పెట్టుకున్నారు. ఉమ్మడి జిల్లాలో కొల్లాపూర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యేగా గెలిస్తే ఆయన తర్వాత కసిరెడ్డి నారాయణరెడ్డి మూడుసార్లు గెలుపొందారు. ఈ నేపథ్యంలోని ఉమ్మడి జిల్లాలో కసిరెడ్డికి మంత్రి పదవి దక్కే అవకాశం ఉందనే



అభిప్రాయం వ్యక్తం అవుతుంది. విద్యాసంస్థల అధినేతగా ఉన్న కసిరెడ్డి వ్యాపారాలను పక్కనపెట్టి కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వచ్చారు. ఎమ్మెల్సీగా ఉంటూ నియోజకవర్గం లో ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని పలు మండలాలకు కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. మిడ్జిల్ మండలంలోని రాణి పేట సమీపంలో దుందుభి నదిపై ఆక్వాడెడ్ నిర్మాణం చేపడతాయని కల్వకుర్తి ప్రాంతానికి సాగునీరు వస్తాయని అధికారులు చెప్పడంతో ఆయన సొంత నిధులు ఖర్చు చేసి అక్కడ నిర్మాణం పూర్తి చేయించారు. ప్రస్తుతం కల్వకుర్తి నియోజకవర్గం లోని పలు ప్రాంతాలకు కేఎల్ఐ ద్వారా సాగునీరు అందుతుంది. కసిరెడ్డి నారాయణరెడ్డి కి మంత్రి పదవి వస్తే నియోజకవర్గంతో పాటు జిల్లాలోని అన్ని ప్రాంతాలకు సముచిత న్యాయం లభిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని కసిరెడ్డి నారాయణరెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని నియోజకవర్గానికి చెందిన ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నాగర్ కర్నూల్ జిల్లా చైర్మన్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ సేషన్ న్యాయమూర్తి డి. రాజేష్ బాబు

నవతెలంగాణ- కందనూలు

జాతీయ లోక్ అదాలత్ పథకాన్ని సద్వినియోగము చేసుకోవాలని చైర్మన్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ సేషన్ న్యాయమూర్తి డి. రాజేష్ బాబు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన న్యాయస్థానం కోర్టు హల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా న్యాయమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఈ నెల 30 న జిల్లా కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. వివిధ కేసులు ఉన్న వ్యక్తులు రాజీ మార్గంగా పరిష్కరించుకోవాలని సూచించారు. సమయం వృదాకాకుండ ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ న్యాయ చట్టంను అందరు గౌరవించాలన్నారు. నియమ, నిబంధనలు పాటించాలని వివరించారు. అధికారుల సమన్వయంతో ప్రజలకు సేవలందలని చెప్పారు. జిల్లాలో 6549 సివిల్ కేసులు ఉన్నాయని తెలిపారు. అదే విధంగా 7554 క్రిమినల్ కేసులు ఉన్నాయని చెప్పారు. 193 నాన్ బెయిల్ బుల్ కేసులు ఉన్నాయని వీరందరు



వెంటనే పరిష్కారం చేసుకోవాలని 114 ఐపీఎస్, 27 ఎక్సైజ్ కేసులు 48 చెక్ బౌన్స్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. కేసులుంటే ఉద్యోగంకు ఆటంకంగా మారుతుందని జాతీయ లోక్ అదాలత్ కార్యాక్రమం ద్వారా పరిష్కరించుకోవాలని చెప్పారు. జిల్లా, హైకోర్టు, సుప్రీం కోర్టుల వరకు వెళ్లడం సమయంతో పాటు డబ్బులు కూడా కోల్పోవలసి ఉంటుందని చెప్పారు. ఇదే కార్యక్రమంలో సెక్రెటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ న్యాయమూర్తిని జి. సబితా మాట్లాడుతూ వివిద సందర్భాలలో కేసులు నమోదయిన వాళ్ళు వెంటనే రాజీపడి జాతీయ లోక్ అదాలత్ లో కేసులు లేకుండా చూడాలని వివరించారు. పెండింగ్ కేసులు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి పి. మౌనిక, ఎపీఆర్ఓ కొట్ల. తిరుపతయ్య అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, డీఎస్పీలు మోహన్ కుమార్, కృష్ణ కుమార్, పార్ధ సారథి, మీడియా ప్రతినిధులు ఆంధ్రజ్యోతి మహమ్మద్ అబ్దుల్లా ఖాన్,ఆంధ్రప్రభ ఎస్, ఎస్ బాబు, నవతెలంగాణ బాదం పరమేష్,టి న్యూస్ జర్నలిస్టు శేఖరా చారీ, 99 టివి ప్రదీప్, ప్రజా వాణి టివి సైదులు, బి9 నాగరాజు జూనియర్ అసిస్టెంట్ కేశవరెడ్డి, 19 టివి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నాడు అలా...నేడు ఇలా...

- నవంబర్ 30న 'గతి తప్పిన గ్రంథాలయం' అని నవ తెలంగాణ పత్రికలో కథనాన్ని ప్రచురణ
- నవతెలంగాణకు స్పందన
- గ్రంథాలయం శాఖ సమయపాలన పాటిస్తూ బుక్స్ చదువుకోవటానికి అందుబాటులోకి తెచ్చిన వైనం

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల కేంద్రంలో గ్రంథాలయ శాఖ దుస్థితిపై గత నెల నవంబర్ 30 తారీఖున 'గతి తప్పిన గ్రంథాలయం' అని నవ తెలంగాణ పత్రికలో కథనాన్ని ప్రచురించగా స్పందించిన జిల్లా గ్రంథాలయ శాఖ అధికారి సుబ్బయ్య, మండల గ్రంథాలయ శాఖ ఇన్చార్జ్ అధికారిని పరమేశ్వరి, పత్రిక కథనానికి స్పందించి గ్రంథాలయం శాఖ సమయపాలన పాటిస్తూ బుక్స్ చదువుకోవటానికి అందుబాటులోకి తీసుకొచ్చారు. బుక్స్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాయని ఇంకా కావలసిన బుక్స్ కావాలి అనుకునేవారు ఒక లెటర్ లో పుస్తకం పేరు రాసి 20 మంది పేర్లు రాశి సంతకాలు చేసినట్లయితే ఉన్నతాధికారి దృష్టికి తీసుకుపోయి బుక్స్ అందుబాటులో ఉండేలా తీసుకొస్తామని గ్రంథాలయ శాఖ ఇంచార్జి అధికారి మహేశ్వరి తెలిపారు.





విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

- డీఈఓ గోవిందరాజులు



నవ తెలంగాణ- కందనూలు

విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేస్తూ.. వారికి అర్ధమయ్యే రీతిలో పాఠాలు బోధించాలని డీఈఓ గోవిందరాజులు ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశల భాగంగా ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్ సమీక్ష సమావేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. సమగ్ర శిక్షణ ద్వారా స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌ను ప్రతి ఉపాధ్యాయుడు డౌన్‌లోడ్ చేసుకొని విద్యార్థి వారీగా ప్రారంభ పరీక్ష గ్రేడ్‌లు అప్‌లోడ్ చేసి ప్రతి నెలా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ప్రగతిని యాప్‌లో నమోదు చేయాలన్నారు. బోధన విషయంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫేషియల్ రికగ్నేషన్ హాజరు వ్యవస్థ ద్వారా విద్యార్థుల హాజరు శాతాన్ని నమోదు చేయాలన్నారు. సెక్టర్ల అధికారి షర్ఫుద్దీన్, హెడ్మాస్టర్ సిద్ధిక్ హుస్సేన్ స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర శెట్టి ఉన్నారు.

సయ్యద్ హబీబుల్ హాఖ్ ఖాద్రి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ బిజినేపల్లి

మండలంలోని పాలెం గ్రామంలో సయ్యద్ హబీ బుల్ హాక్ కాద్రి దర్గా దగ్గర నాగర్ కర్నూల్ శాసనసభకు ఎన్నికైన రాజేష్ రెడ్డి ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత ప్రత్యేక ప్రార్థన చేస్తూ మొక్కును తీర్చుకున్నారు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మొక్కులు చెల్లించారు. ఇట్టి కార్యక్రమంలో మైనార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ నజీర్. మరియు జిల్లా సీనియర్ నాయకులు ముక్తార్. మండల మైనార్టీ జనరల్ సెక్రెటరీ ఖిజర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రామచందర్. పాలెం డిప్యూటీ సర్పంచ్. సి రాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, సొప్పరి రాములు, మాజీ సైనికులు వెంకటయ్య, జయ,కృష్ణ, మైనార్టీ నాయకులు జాకీర్. మెహబూబ్ అలీ. అజీజ్. గఫార్ తదితరులు పాల్గొన్నారు.



జీరో డోస్ టీకాలు కచ్చితంగా ఇవ్వాలి

- జిల్లా టీకాల వైద్యాధికారి డాక్టర్ రవికుమార్



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

పుట్టిన పిల్లలకు 24 గంటల లోపే జీరో డోస్ టీకాలు అయినా ఓపివి, బీసీజీ, హెపటైటిస్ బి లు కచ్చితంగా ఇవ్వాలని జిల్లా టీకాల వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ సిబ్బందికి ఆదేశించారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని వైద్య విధాన పరిషత్ ఎస్ ఎన్ సి యు చిన్న పిల్లల పర్యవేక్షణ కార్యాలయాన్ని తనిఖీ చేసి అక్కడి సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సిబ్బంది విధులకు సమయపాలన పాటించాలని పుట్టిన పిల్లలకు 24 గంటల లోపు పై టీకాలు కచ్చితంగా ఇవ్వాలని ఆదేశించారు. ఇట్టి కార్యక్రమములో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అశోక్ ప్రసాద్, హెల్త్ హెడ్యుకేటర్ శ్రీనివాసులు, హెడ్ నర్స్ మాణిక్యమ్మ, డీఈవో పాషా మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతి లేదు..అనుభవం లేదు..

- చిన్నపిల్లల డాక్టర్ గా చలామణి అవుతున్న వైనం
- చరితసాయి ఆస్పత్రి సీజ్

నవతెలంగాణ అచ్చంపేట, అచంపేట రూరల్ :

అనుమతి లేదు.....అనుభవం లేదు..చరితసాయి చిన్నపిల్లల నిర్వహిస్తూ... డాక్టర్ గా విష్ణుమూర్తి చలామణి. అవుతున్నాడు. అప్పారావు అనే పేరు మీద ఆస్పత్రి అనుమతి తీసుకొని నిబ్బందులకు విరుద్ధంగా మరో పేరు గల వ్యక్తి చిన్నపిల్లల ఆస్పత్రి నిర్వహిస్తున్నారు. చిన్నపిల్లల ప్రాణదాత అంటూ చెప్పుకుంటూ..ఐడోస్ వ్యాక్సిన్,సెలైన్ బాటిల్ వెక్కిస్తున్నారని పట్టణంలో ఆరోఎ ణలు వినిపిస్తున్నాయి. టీఆర్ఎస్ ప్రభుత్వంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ గా పనిచేస్తూ..మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అండదండలతో ఆస్పత్రి నిర్వహిం చారని ఆరోపణలున్నాయి. 2021 వరకే ఆసుపత్రికి అనుమతి ఉందని ఇప్పటి వరకు రెన్యువల్ చేయించుకోలేదు. జిల్లా వైద్యాధికారి సుధాకర్ లాల్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆస్పత్రిని, ల్యాబ్ ను వైద్యాధికారులు సీజ్ చేశారు. కార్యక్ర మంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ తారాసింగ్ వైద్య సిబ్బంది ఉన్నారు.



షీ టీమ్స్‌తో భరోసా : ఎస్పీ



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లాలో మహిళలు, విద్యార్థినులు, బాలికలు ఎవరైనా వేధింపులకు గురైన ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వెంటనే జిల్లా షీ టీమ్ పోలీసులను లేదా 8712670398 నం సంప్రదించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్‌లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని, విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, ఫోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ తదితర వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు. షీ టీమ్ కంప్లైంట్ క్యూ ఆర్ కోడ్‌ను తెలియజేస్తూ ఆన్లైన్ ద్వారా ఎక్కడి నుంచైన ఫిర్యాదు చేసేందుకు ఉపయోగపడే ఈ షీటీమ్ కంప్లైంట్ క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ పోస్టర్స్‌ను జిల్లాలో బస్‌లలో, బస్ స్టాండ్ లలో, సినిమా హల్‌లు, స్కూల్స్, కళాశా లలు, తదితర ముఖ్య మైన రద్దీ ప్రాంతాలలో అతికించబడి ఉంటాయని జిల్లాలో ఎవరైనా బా ధిత మహిళలు షీటీమ్‌కు ఫిర్యాదు చేయదలు చుకున్నప్పుడు ముందుగానే తమ మొబైల్ నందు క్యూ ఆర్ కోడ్ స్కానర్‌ను కలిగి ఉండాలని తమ ఫోన్ తో పోస్టర్ పై ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా లింక్ వస్తుందని దీనిని క్లిక్ చేయగానే ఫిర్యాదు ఫోరం ఓపెన్ అవుతుందని అన్నారు. అందులోని పేరు, లొకేషన్ తదితర వివరాలను పూరించి సబ్మిట్ చేయగానే జిల్లా పోలీస్ కార్యాలయంలో షీటీమ్ సాఫ్ట్‌వేర్ విభాగానికి చేరుతుందని, అక్కడ నిరంతరం పర్యవే క్షించే సిబ్బంది ఎప్పటి కప్పుడు ఆన్లైన్ లో వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆ లొకేషన్‌కు దగ్గరలో ఉన్న పోలీస్ అధికారులకు ఫార్వర్డ్ చేయడం ద్వారా సంబంధిత అధికారులు లొకేషన్‌కు చేరుకొని తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎలాంటి వేధింపులకైన గురయ్యే మహిళలు షీటీంకు ఫిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు. అంతే కాకుండా మహిళలను ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీ టీమ్ వాట్సప్ నెంబర్ 8712670398 లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేసినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

రైతు బీమా చెక్కు అందజేత



గట్టు : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలంలోని రాయపురం గ్రామానికి చెందిన రైతు మారెప్ప గత నెలలో అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యురాలైన భార్య సువార్తమ్మకు ప్రభుత్వం తరుపున గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా రైతు బీమా కింద మంజూరైన రూ. 5 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రవీణ్, ఎంపీటీసీ రంగస్వామి, బీఆర్ఎస్ నాయకులు రాముడు, గోవిందు, సిద్దు, నర్సింహులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ పనుల పరిశీలన



ఊట్కూర్ : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలోని నూతన నర్సరీ పనులను ఎంపీడీవో రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలు జరిగే పనులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. పనులువేగవంతం జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పనులు చేయాలని సూచించారు.

వరిగడ్డి ట్రాక్టర్ దగ్ధం ..
ఎనిమిది లక్షల ఆస్తీ నష్టం



గట్టు : మండలంలోని గంగిమన్‌దొడ్డి గ్రామానికి చెందిన డీ ఏ పీ నర్సింహులు వరిగడ్డి ట్రాక్టర్ మాచర్ల కాల్వ గట్టు వద్ద ప్రమాదవశాత్తు వరిగడ్డి ట్రాక్టర్ విద్యుత్ వైర్లు తగలడంతో వరిగడ్డి ట్రాక్టర్ పూర్తిగా దగ్ధమైంది.ఈ విషయం తెలుసుకున్న బలిగార సర్పంచ్ హనుమంతు నాయుడు సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేశారు. దీంతో ఫైర్ ఇంజన్ సిబ్బంది వరిగడ్డి ట్రాక్టర్‌కు అంటుకున్న మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఎవరికీ ప్రాణనష్టం జరగలేదు . ట్రాక్టర్ వరిగడ్డి పూర్తిగా కాలిపోయి దాదాపు రూ. 8 లక్షలకు పైగా ఆస్తీ నష్టం వాటిల్లినట్లు యజమాని తెలిపారు.

కేసు నమోదు

ఉండవల్లి : కురువ మంజుల ఫిర్యాదు మేరకు వడ్డె రమేష్ , వడ్డే ప్రతాప్, హనుమంతుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. బొంకూరు గ్రామంలోని వడ్డె రమేష్ వడ్డే ప్రతాప్ వడ్డే హనుమంతు వాళ్ళ మా ఇంటిముందు నడవకూడదని గొడవ చేసినట్లుఫిర్యాదు పేర్కొనట్లు ఎస్ఐ తెలిపారు. ఉండవల్లి మండలంలోని బొంకూరు గ్రామంలోని మంజుల ఈ నెల 5వ తేదీన పిల్లలు బడికి తీసుకెళ్లేందుకు వాళ్లఇ ంటి ముందునుంచి వెళుతుండగా తమ ఇంటి ముందు నుంచి నడవకూడదని హెచ్చరించడంతో పాటు దుర్భాషలాడినట్లు తన ఫిర్యాదులు పేర్కొన్నట్లు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లోని ఆయిల్ అపహరణ

ఉండవల్లి : విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని ఆయిల్‌ను గుర్తుతెలియని వ్యక్తులు అపహరిస్తున్నారని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన అరికట్టడంలో పోలీస్ శాఖ పూర్తి విఫలమైనట్లు పలువురు రైతులు పేర్కొంటున్నారు. గతంలో ఇలాంటి సంఘటనలు లేకపోలేదు... వివరాల్లోకి వెళ్తే.. ఉండవెల్లి మండలంలోని బొంకూరు గ్రామంలోని రైతు బిక్కం శ్రీనివాస్‌రెడ్డిపొలంలోని ట్రాన్సుర్ లోని ఆయిల్‌ను గుర్తుతెలియతలు తీసుకువెళ్లినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. రైతు శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గురువారం రాత్రి వేళలో పొలం దగ్గరికి వెళ్లి గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్ లోని ఆయిల్లోనూ దాదాపు నాలుగు వేల విలువజేసే 100 లీటర్ల ఆయిల్‌ను అపహరించినట్లు వారు తెలిపారు.

రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు గద్వాలకు రాక

- కాంగ్రెస్ నాయకురాలు జెడ్పీ చైర్‌పర్సన్ సరితమ్మ



ధరూరు : ఈ నెల 10న (ఆదివారం) రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గద్వాలకు విచ్చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జెడ్పీ చైర్‌పర్సన్ సరిత తెలిపారు. శుక్రవారం మంత్రివర్యులను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరితమ్మ మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని, ఇచ్చిన హామీని అమలు పరుస్తూ జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల బస్టాండ్ వద్ద రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్యతో కలిసి మహిళలకు ఉచిత బస్సు సర్వీసుకు శ్రీకారం చేస్తూ ప్రారంభించడానికి విచ్చేస్తున్నారని పేర్కొన్నారు.

ఎన్నికల మేనిఫెస్టో లోని..
హామీలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు టీ. సాగర్



నారాయణపేటటౌన్ : తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ.సాగర్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో జరిగిన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. అన్ని విధాలుగా వెనుకబాటుకు గుర వుతున్న నారాయణపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి, ఈ ప్రాంత వలసలు ఆగా లంటే సాగునీరందించాలని కోరారు. అందుకు జీవో నెంబర్ 69 ప్రకారం నారా యణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డిని పత్రికా ముఖంగా కోరారు. కృష్ణా - వికారాబాద్ రైల్వే లైన్ పనులు వేగవంతం చేయాలన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రా మరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన నారాయణపేట నియోజక వర్గ ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డికి శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు గోపాల్, బలరాం, పుంజనూర్ ఆంజనేయులు, జిల్లా నాయకులు జోషి, గోవిందరాజ్ ,దస్తప్ప, ఆశప్ప శివకుమార్, కాశప్ప, బాలప్ప నరహరి, తదితరులు పాల్గొన్నారు.

మొక్కల కుండీలా.. చెత్త కుండీలా..?





మరికల్ : మండలకేంద్రంలో గత రెండు సంవత్సరాలుగా రోడ్డుకు ఇరువైపులా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మొక్కలు నాటడానికి రోడ్డుకు కి ఇరువైపులా ఏర్పాటు చేసిన మొక్కల కుండీలు చెత్త కుండీలుగా మారాయి. మొక్కల కుండీలపై గ్రామ పంచా యతీ కార్యదర్శి , స ర్పంచ్ వారు చొప్పేది ఒకటి చేసే ది మరొకటి, ఇది ఇలా ఉండగా చూడ డానికి డ్రైనేజీ పైకప్పు బాగున్న, లోపల చెత్త పేరుకు పోయి దుర్గంధం వెదజ ల్లుతున్నది. ఈ ప్లాట్ ఫారం పై నిలబడాలన్న రెండునిమిషాలు నిలబడలేక పోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికల్ పట్టణంలో నెలకొన్న పలు సమస్యలపై అధికారులు స్పందించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధి కారులు స్పందించి మరికల్‌లో నెలకొన్న సమస్యల పరిష్కా రానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

హనుమాన్ స్వాములకు భిక్ష(అన్న ప్రసాదాలు) ఏర్పాటు



నవతెలంగాణ - తెలకపల్లి

మండల కేంద్రానికి చెందిన అమాన్ గత పది సంవత్సరాలుగా మండల కేంద్రంలోని హనుమాన్ మాలధారణ స్వాములకు భిక్ష(అన్న ప్రసాదాలను) ఏర్పాటుచేసి అందరి మన్ననలను పొందుతున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో హనుమాన్ మాలాధారణ స్వాములకు బిక్షా అన్న ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హనుమాన్ మాలాధారణ స్వాములకు బిక్షను (అన్న ప్రసాదాలను) ఏర్పాటు చేసి వారి ఆశీర్వాదం తీసుకోవడం వలన నాకు నా కుటుంబానికి ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.

కాటి కాపరి మృతి .. బాధిత కుటుంబానికి పరామర్శ



తెలకపల్లి :మండల కేంద్రానికి చెందిన దాదాపు 100 సంవత్సరాల నుండి తెలకపల్లి గ్రామంలో కాటి కాపరి వృత్తిని నిర్వహిస్తూ జీవనోపాధిని పొందు తున్న కాటి కాపరి ఎల్లయ్య గురువారం అర్ధరాత్రి మరణించడంతో విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఎల్లయ్య మృత దేహం పై పుష్పగుచ్చాలు ఉంచి బా ధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అంద జేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళ పల్లి యాదయ్య, నాయకులు జీ ప్రకాష్ ,అరుణ్ రెడ్డి, బొమ్మ సానిరాముడు ,తుమ్మ రామకృష్ణ ,ఎండీ పాషా, బి బక్కయ్య, శీను, భారీగారి శివ, చిలుక ం ఘు, బొమ్మసాని శివ, భాష ముని ,ఈ శ్వర్ , రెడ్డ పాకుల నిరంజన్,ముద్దమోని రాములు కురుమయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాగుంట లక్ష్మీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



ధరూరు : గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలోని పాగుంట లక్ష్మి వెంకటేశ్వరా స్వామి వారిని శుక్రవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణా మోహన్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్పంచ్ ఆంజనేయులు, ఇర్కిచ్చేడు సర్పంచ్ కులకర్ణి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, గడ్డం కృష్ణా రెడ్డి, గోపి, భగవంతు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్ పర్సన్‌ను కలిసిన ..
ఆర్టీసీ డిపో మేనేజర్



ధరూర్ : గద్వాల డిపో మేనేజర్ ఆర్. మంజుల శుక్రవారం జెడ్పీ క్యాంప్ కార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ సరితను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీల పథకాలలో మొదటగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గద్వాల డిపో నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖమంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు గద్వాల జెడ్పీ చైర్ పర్సన్ హాజరై ప్రారంభోత్సవం చేయనున్నట్లు పేర్కొన్నారు.

నేడు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

- చెన్నయ్య సాగర్

నర్వ : తెలంగాణ ప్రదాత, భారత మాజీ ప్రధానమంత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం నర్వ మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు టీపీఎస్ చెన్నయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచడంతో పాటు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, పాలు,బ్రెడ్లు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. నర్వ మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పాదయాత్ర పూర్తి చేసుకొని..
మరికల్‌కి చేరిన అయ్యప్ప స్వాములు

మరికల్ : మరికల్ పట్టణానికి చెందిన కుసురు రవి అయ్యప్ప స్వామి 41 రోజుల మాలతో స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయప్పా శరణు ఘోషలతో మరికల్ పట్టణం నుంచి పాదయాత్రగా అక్టోబర్ 30న తన బృందంలోని 9 మంది స్వాములు తరలివెళ్లారు. కుసూరు రవి గురుస్వామి, ఐదవ పాదయాత్ర సందర్భంగా మరికల్ పట్టణం నుంచి శబరిమల వరకు కాలినడకన వెళ్లి అయ్యప్ప స్వామి దర్శించుకున్నారు. అయ్యప్ప దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో రైల్లో వచ్చారు. శుక్రవారం మరికల్ పట్టణానికి అయ్యప్ప స్వాములు చేరుకున్నారు. మరికల్ గ్రామ ప్రజలు అయ్యప్ప స్వాములకు స్వాగతం పలికి ఆనందోత్సవంతో కుటుంబ సభ్యులు సంబరపడ్డారు. ఈ పాదయాత్ర లో పాల్గొన్న అయ్యప్ప స్వాములు జోగు చంద్రప్ప, బీరప్ప, మోహన్, మహేష్, మల్లేష్, అనిల్, నిరంజన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



వివాహ వేడుకలో పాల్గొన్న పలువురు ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-తలకొండపల్లి

తిరుపతిలో జరిగిన ఒక వివాహ వేడుకల్లో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఇదే కార్యక్రమంలో తిరుపతి ఆలయ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, మంత్రులు పెద్దిరెడ్డి రామచం ద్రరెడ్డి, ఆర్ కె రోజాను కలిశారు.



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెల్పిన మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్టు కమిషనర్ శ్యాంసుందర్ పేర్కొన్నారు.





పలు వివహా వేడుకల్లో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల కేంద్రంలో కట్ట వెంకటేష్‌గౌడ్ కూతురి వివాహం, చలిచీమల మల్లేశ్ తమ్ముడు మహేష్ వివాహానికి పలువురు నాయకులు హాజరై నూతన వధూ వరులను పలువురు నాయకులు ఆశీర్వదించారు.కార్యక్రమంలో లక్ష్మీ నారాయణ గౌడ్, మల్లేష్, నుకం శేఖర్, బాలకుమార్ గౌడ్, శ్రీను, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

వీర్లపల్లి శంకర్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

- దళిత సామాజిక ఉద్యమ నేత చిన్నోళ్ల ఆనంతయ్య

నవతెలంగాణ-షాద్‌నగర్



వీర్లపల్లి శంకర్‌కు మంత్రి పదవి ఇవ్వాలని, చాకలి ఐలమ్మ వారసుడిగా, ఆమె లక్ష్యం కోసం పరితపించే ఆయనకు రేవంత్‌రెడ్డి క్యాబినెట్‌లో మంత్రి పదవి ఇవ్వాలని దళిత సామాజిక ఉద్యమ నేత చిన్నోళ్ల ఆనంతయ్య అన్నారు. వీర్లపల్లి శంకర్‌కు మంత్రి పదవి ఇవ్వాలని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్ట సమయంలో ఉన్నప్పుడు పార్టీకి అన్ని తానై నిలబెట్టిన ఘనత వీర్లపల్లి శంకర్‌కు ఉందని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన నేనున్నాను అనే మహోన్నతమైన వ్యక్తి ఆయన అని కొనియాడారు. ఎమ్మెల్యేగా గెలుపొందడానికి ఎంతో కృషి చేసి, ఎమ్మెల్యేగా గెలుపొందాక రాష్ట్రవ్యాప్తంగా పేరు సంపాధించుకున్న వీర్లపల్లి శంకర్‌కు మంత్రి పదవి ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం షాద్ నగర్ ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు.

ప్రజా దర్బార్ నిర్వహించడం అభినందనీయం

- తలకొండపల్లి కాంగ్రెస్ మండలాధ్యక్షులు దోకుర్ ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-తలకొండపల్లి



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన మరుసటిరోజే ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రారంభించి దేశ చరిత్రలో ఇలాంటి కార్యక్రమం చేపట్టిన తొలి ముఖ్యమంత్రి చరిత్ర సృష్టించారని, కాంగ్రెస్ మండలాధ్యక్షులు దోకుర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు పథకాలు అమలు అవుతాయని తెలిపారు. అందులో భాగంగానే నేటి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు.



ప్రజా తీర్పుని గౌరవిస్తాం

- మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

నవతెలంగాణ-పరిగి

ప్రజా తీర్పును గౌరవిస్తామని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరిగి పట్టణ కేంద్రంలోని కేఎంఆర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపారు. పది సంవత్సరాలుగా సీఎం కేసీఆర్ సారాధ్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా అందే విధంగా, వాటిని అమలు చేస్తూ అభివృద్ధి పథంలో నడిపించినట్టు తెలిపారు. ఇకముందు సైతం పరిగి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పోరాడుతామని అన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు అందే విధంగా అమలు చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకలు అమలు చేయడంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన ప్రజల తరపున పోరాటం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, బీఆర్ఎస్ పరిగి మండలాధ్యక్షులు ఆర్ ఆంజనేయులు, పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గంధంగూడలో పలిగిన మంజీర పైపు

- మరమ్మతులకు తవ్వి వదిలేసిన వైనం
- పట్టించుకోని జలమండలి, కార్పొరేటర్

నవతెలంగాణ-గండిపేట్



తాగు నీటిని అందించడంలో జలమండలి అధికారులు నిర్లక్ష్యం వహిసు _న్నారని స్థానికులు ఆరోపి స్తున్నారు. నీటిని సరఫరా చేసే లైన్‌మెన్లు ఇష్టరాజ్యంగా మారింది. వారానికి ఒకసారి కూడా నీటిని సరఫరా చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని గంధంగూడ మొదటి వార్డు కెకెనగర్ 2లో వారం రోజుల క్రితం గేట్ వాల్ తిప్పే దగ్గర మంజీర పైపు పలిగిపోయింది. మరమ్మత్తుల పేరుతో అధికారులు గుంత తీసి వదిలేశారు. దీంతో ప్రజలు నీళ్ల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు, స్థానిక కార్పొరేటర్ స్పందించి వెంటనే మరమ్మత్తు పనులను చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

గర్భిణులకు మెరుగైన వైద్య సేవలందించాలి





- నార్సింగి ప్రభుత్వ ఆస్పత్రిలో అమెరికా నుంచి వచ్చిన బృందం పర్యటన
- గర్భిణులకు పలు విషయాలపై అవగాహన
- డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్‌రావ్

నవతెలంగాణ-గండిపేట్

గర్భిణులకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తూ, వైద్య సేవల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్‌రావ్ అన్నారు. శుక్రవారం నార్సింగి ప్రభుత్వ ఆస్పత్రిలో రాష్ట్ర, అంతర్జాతీయ ఆరోగ్య అధికారుల సహకారంతో ఆర్మాన్ ఎన్‌గో (అమెరికా) బృందాలతో అవగహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నార్సింగి పరిధిలోని సబ్‌సెంటర్స్ ఎఎన్ఎంలకు, వైద్య సిబ్బందికి గర్భిణుల నమోదు కార్యక్రమం నుంచి వారు చేస్తున్న వైద్య సేవలను వివరించారు. వారికి సకాలంలో వైద్య పరీక్షలు మందులను అందిస్తూ బిడ్డ ఎదుగుదలతో పాటు వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్య సేవల పట్ల సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వారి ఐరన్, పోషకాలు, ఆరోగ్యంపై శ్రద్ధ వంటి సూచనలు చేశారు. డెలివరీ సమయానికి వారి స్థితిగతులు ఎలా ఉన్నాయో తెలుసుకోవాలన్నారు. నార్సింగికి వస్తున్న డెలివరీ కేసులను క్షుణంగా పరిశీలించాలని తెలిపారు. ఆస్పత్రికి వచ్చిన ప్రతి ఒక్కరికి వైద్యం అందించాలని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ ఎఎన్ఎంలు, స్టాఫ్ అందుబాటులో ఉంటూ వైద్యం అందించేందుకు కృషి చేయాలన్నారు. రాబోయో రోజుల్లో నార్సింగిలో డెలివరీల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలన్నారు. హై రిస్క్ కేసులో విషయంలో వైద్యులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంల్లో డిప్యూటీ డిఎంహెచ్ఓ సృజన, నార్సింగి వైద్యధికారి డాక్టర్ పద్మా, అమెరికా వైద్య బృందం, ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో పారదర్శక పాలన





- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- నేటి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

కాంగ్రెస్ నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు పారదర్శక పాలనను అందిస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. నేటి నుంచి సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కొనసాగించవచ్చని చెప్పారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని తొర్రూరు క్యాంపు కార్యాలయంలో పలువురు కాంగ్రెస్ శ్రేణులు కలిసి ఆయనకు అభినందనలు తెలిపారు. సన్మానాలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని చెప్పారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల ప్రకారం ఆరు గ్యారెంటీలను నేటి నుంచి అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ప్రగతి భవన్ గడియలను కూలగొట్టామని అన్నారు. ఆ భవనాన్ని ప్రజల నుంచి వినతులు స్వీకరించే కేంద్రంగా ఏర్పాటు చేశామన్నారు. ప్రజల నుండి వినతుల స్వీకరించే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారని చెప్పారు. స్వీకరించిన వినతులను అధికార యంత్రాంగానికి అందించి పరిష్కరించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని చెప్పారు. ఇక మహిళలకు ఉచిత బస్సు రవాణా కల్పించడం జరిగిందన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షల పెంచి పేదలకు ఉచిత వైద్యాన్ని అందించడం దశలవారీగా ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. వంద రోజుల్లో అన్ని పథకాలను అమల్లోకి తీసుకొస్తామన్నారు. ఈ ప్రాంతంలో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారాన్ని చేస్తామని చెప్పారు. త్వరలోనే ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి పరిష్కారం చేస్తామని చెప్పారు. ఈ ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని కోరారు.

కాంగ్రెస్ గెలుపుతో మొక్కులు చెల్లించుకున్న సింగంపల్లి సర్పంచ్



నవతెలంగాణ-ఆమనగల్

మండలంలోని సింగంపల్లి గ్రామ సర్పంచ్ ఆమనగంటి ప్రేమలత నర్సింహ స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి విజయం సాధించడంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాలని కోరుతూ మొక్కిన మొక్కులను పురస్కరించుకుని శుక్రవారం గ్రామంలోని శివాలయంలో 101 కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలతో తీర్చుకున్నట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో శ్రీను, సత్తయ్య, ప్రసాద్, మల్లేష్, రాజు, పూజారి అశోక్ అయ్యగారు తదితరులు పాల్గొన్నారు.

కసిరెడ్డికి శుభాకాంక్షలు తెల్పిన కేఎన్ఆర్ నాయకులు



కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిని కేఎస్ఆర్ యువ సేన నాయకులు పలువురు శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కేఎస్ఆర్ యువ సేన జిల్లా నాయకులు విజయ్ రాథోడ్, ఉపసర్పంచ్ మల్లేష్, రఘు, కిషన్ నాయక్, మల్లేష్ నాయక్ ఉన్నారు.

ఎమ్మెల్యే కసిరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ







నవతెలంగాణ-ఆమనగల్

ఇటీవల కల్వకుర్తి శాసన సభ్యులుగా ఎన్నికైన కసిరెడ్డి నారాయణరెడ్డికి పలువురు నాయకులు, వివిధ శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆమనగల్ పోలీస్ సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ బాల్ రామ్ తదితరులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకేలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా కడ్తాల్ మండలంలోని రావిచేడ్ గ్రామానికి చెందిన సర్పంచ్ భారతమ్మ విఠలయ్య గౌడ్, మాజీ సర్పంచులు టేకుల మహేందర్ రెడ్డి, యాదయ్య, సీనియర్ నాయకులు టేకుల రవీందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పుల్లా రెడ్డి, బాబు రెడ్డి, జనార్దన్ గౌడ్, రమేష్ గౌడ్, పారేషా తదితరులు కసిరెడ్డి నారాయణరెడ్డిని పూలమాలలు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, ఆమనగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఇటికాల రమణారెడ్డి, సుమన్, సురేందర్ రెడ్డి, పోలేపల్లి ఉపసర్పంచ్ అంజన్‌రెడ్డి తదితరులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి అందజేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

